## నిత్యమల్లెలు ...

ఎప్పుడూ లేనిది ఆవేళ మావారు మధ్యాహ్నం యింటికి వచ్చారు. టిఫిన్ చేసే టయింలేక రెండు ఏపిల్ పళ్ళువుంటే ముక్కలుకోసి పెట్టాను. కాసిని తిని హడావిడిగా వెళ్ళిపోయారు. మిగిలిన నాలుగు ముక్కలు ప్లేటులో మూత పెట్టి పుస్తకం పుచ్చుకుని కూర్చున్నాను.

బయట తలుపు చప్పుడైంది. నేను వీధి తలుపు గడియపెట్టలేదు. ఎవరా అనుకుని కుర్చీలోంచి లేవబోయేంతలో..

స్తోంది. పాపకి మరో నాలుగు నెలలకి మూడేళ్ళు నిండుతాయట.

నా చంకలో చేరిన పాప నాకేసి పరీక్షగా చూస్తోందేగాని నవ్వడం, పలకడం లేదు.

"నీ పేరేమిటీ....?" అంటూ బుగ్గమీద ముద్దు పెట్టుకున్నాను. పాప చూస్తోందే గాని ఏమీ చెప్పలేదు.

"నీలిమ అని సరోజ అంది.

"ఇంత తెల్లని పాపకి 'నీలిమా' నీ ఎంపిక ఏమీ బాగాలేదు." అని పాపని కుర్చీలో కూర్చోబెట్టి, కాఫీ కలుపుదామని కదిలాను. ఇంతలో అక్కడే

● ఇంద్రగంటి జానకీబాల

# అర్థాలు - అనర్థాలు

"చిన్నత్తయ్యా" అంటూ సరోజ లోపలికొచ్చింది. ఒక్కసారి ఆశ్చర్యపోయాను. ఆమె చంకలో రబ్బరు బొమ్మలా వున్న పాప చూడముచ్చటగా వుంది.

సరోజ మా పెద్దక్కయ్య కోడలు. వాళ్ళు వున్నది ఈ వూళ్ళోనే అయినా ఎక్కువ రాకపోకలు లేవు. సరోజ బి.ఏ. ప్యాసయి, ఉద్యోగం చేస్తోంది.

నేను ఆశ్చర్యం నుంచి తేరుకుని "రామ్మా" అంటూ చేతులో పాపని అందుకున్నాను. పాప తెల్లగా, బొద్దుగా, ముద్దుగా వుంది. లేత గులాబిరంగు సిల్కు గౌను పాప శరీరం మీద మెరు

ప్లేటులోవున్న ఏపిల్ ముక్కలమీద మూత కాస్త తొలగించి "ఊ....ఊ" అనడం మొదలు పెట్టింది పాప. అవి వున్నట్లే మర్చిపోయానే అనుకుంటూ పాపకి పెట్టబోయేంతలో...

"ఛీ! వద్దమ్మా. అది 'క్రీక్' తిన కూడదు" అంది సరోజ.

నా మనసుచివుక్కుమంది. అదేవిటి తినే వస్తువును అలా అసహ్యంగా చెప్పడం నాకెంతో బాధగా అనిపించింది. ఏమీ అనలేక వూరుకున్నాను. పాపకి ఏపిల్ ముక్కలు పెట్టాను, పాప ఆప్యాయంగా తినడం మొదలుపెట్టింది. అలా పాప ఆశగా తినడం సరోజకి నచ్చ

లేదను కుంటాను.

"ఏమే నీలూ నీకివి నచ్చుతాయా" అంది. పాప అదేమీ పట్టించుకోకుండా నోట్లో కుక్కుకుంటోంది.

సరోజ అంతటితో ఆగలేదు.

"చిత్రం! చిన్నత్తయ్యా ఇది అస్సలు ఏపిల్ తినదు. ఎంత బ్రతిమాలినా విసిరి కొడుతుంది. అలాంటిది ఎలా తినేస్తోందో! అంతా నీ చేతి మహాత్యం" అంది.

పాప తినడం గురించి అంతసేపు మాట్లాడటం నాకు చిరాకుగా అనిపించింది. చిన్నపిల్ల ఏ వస్తువు ఎలాతిన్నా ఎవ్వరూ ఏమీ పట్టించుకోరు. దాని గురించి వ్యాఖ్యానాలు మాత్రం అసహ్యంగా వుంటాయి. ఆ సంభాషణ మార్చటానికి నేను...

"సర్లేగని ఏవిటిసరోజావిశేషాలు" అన్నాను. ఇంతలో పాప షెల్ఫులో వున్న ప్లేటు చూపిస్తూ "అ........" అంది.

"ప్లేటు బాగుందా" అంది సరోజ. మళ్ళీ పాప...

"ఊ...." అంది.

"దానిమీద పువ్వులున్నాయా" అంది సరోజ. పాపరెండు చేతులు చించి కేరింతలు కొట్టింది. కళ్ళు చికిలించి నవ్వింది.

"అది కావాలా? వద్దమ్మా" అంది తల్లి, నాకాశ్చర్యం వేసింది. ఆ పిల్ల ఒక్క ముక్కమాట్లాడక పోయినా కన్న తల్లి, ఊ—అ—లకి ఏన్నో అర్థాలు కల్పించి చెప్తూనే వుంది. రెండుకప్పులు సాసర్లూ తీసి టేబుల్ మీద పెట్టాను. పాప కప్పులు లాగబోయింది.

సరోజ "అమ్మబాబోయ్ అవి ముట్టుకుంటే ఆవిడ కొడుతుంది. ముట్టుకోకు" అంది. ఈ సారి నాకు నిజంగా ఒళ్ళు మండింది. పిల్లలకి ఏది ఎలా చెప్పాలో తెలీకపోతే తెలుసుకోవాలి.

"తప్పు" అని చెప్పాల్సిన చోట ఎదుటివారు కొడతారు కనుక చెయ్యొద్దు అని చెప్పడం బాధాకరమైన విషయం. ఈ లాంటి చదువుకున్న తల్లులగురించి ఏమనుకోవాలి.

"నేనేం కొట్టనమ్మా! అవి కింద పడితే పగిలిపోతాయికదూ, అందుకనీ- నువ్వు తియ్యకే" అంటూ పాపని ఎత్తుకోబోయాను, కాని పాప కళ్ళల్లో భయం స్పష్టంగా కనిపించింది.

"అబ్బే దానికలా చెప్తే వినదు. కొడతారంటే భయపడి వూరుకుంటుంది" అంది కాఫీ కప్పు అందుకుంటూ.

"బాగుంది! మీ అమ్మాయికి మంచి అలవాట్లు కావాలంటే ఎదుటివాళ్ళు చెడ్డవాళ్ళని చెప్పాలా ఏమిటి" అన్నాను.

"అయ్యో మీకేం తెలుసు? అది ఎన్ని కబుర్లు చెప్తుందో - దానికన్నీ కావాలి. అక్కర్లేనిది లేదు" అంది, ఆ మహాతల్లి.

"మాటలు బాగా వచ్చాయా!" అన్నాను ఉండబట్టలేక.

"మాటలు రాకపోతేనేం? అన్నీ చెప్పగలదు" అంది.

ఏడిసినట్టే వుంది. పాప ప్రతి కదలి

కకి తనే ఏదో ఒకమాట, అర్థాన్ని సృష్టించి అందరి ముందూ చెప్పి, ఆ మాటలు, భావాలు పిల్లకి ఆపాదించటం సరోజకి అలవాటని నేను ముందే గ్రహించాను. వచ్చినప్పటినుండి ఆ పిల్ల ఊ .... అన్నా, ఆ–అన్నా ఏదో ఒకటి కల్పించి చెప్తూనే వుంది. చదువుకున్న ఆ తల్లికి పిల్లతప్పు నెలా సరిదిద్దాలో తెలీదు. తినేవస్తువు అడిగితే 'క్యాక' అంటుంది. సున్నితంగా చెప్పాల్సిన చోట ఎదుటివాళ్ళు కొడతారు, తిడతారు అంటుంది. అలా చెప్పడం ఎదుటివాళ్ళు కొట్టకపోతే చెయ్యొచ్చు అనే భావం పిల్లల్లో కలిగించడమే అవుతుంది.

నిజానికి సీలిమకి అంతగా వూహలూ రాలేదు. మాటలూ రాలేదు. తల్లులు ఎక్కువగా మాట్లాడకుండా వుంటే పిల్లల తెలివి తక్కువతనం బయటపడదు. వాళ్ళ ప్రతి మాటకీ అర్థాలు వీళ్ళుచెప్తే, పిల్లల్లో లోట్లు కొట్టవచ్చినట్లు కనబడతాయి.

కన్నతల్లి అనగానే పిల్లమీద అంతటి అపేక్ష వుంటుంది. కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. తన కడుపున పుట్టిన పాపకి తన మనసులోని భావాలు ముడిపెట్టి ఆనందిస్తుంది.

పిల్లలంటే మోజుతీరని నాకు, పాప వెళ్ళిపోయినా అందమైన పాప రూపమే కళ్ళల్లో నిలిచిపోయింది.

---

అనామిక

వచ్చేనెలలో....

చిట్టూరెడ్డి సూర్యకుమారిగారి

"సంగీత"

(పూర్తి నవల)

మరియు

శ్రీ రావూరి భరద్వాజగారి

"పాకుడురాళ్ళు"

(సీరియల్ నవల)

మొత్తం రెండు నవలలు అందించనున్నాము.

పాఠకుల కోరికపై మరో మూడు భాగాల్లో "పాకుడురాళ్ళు" సీరియల్ నవలని పూర్తిచేయనున్నాము.